సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 13 జూన్ 2024 పేజీలు 10

## ప్రభుత్వం జిహెచ్ఎంసికి అన్ని విధాల

# అండగా ఉంటుంది





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగర ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని విధాల పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మంత్రి పొన్నం ప్రభాకర్

- జిహెచ్ఎంసి సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా సమిష్టిగా పనిచేయాలి
- పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలి
- వాటర్ లాగింగ్ పాయింట్స్ పరిష్కారంపై దృష్టి సారించాలి
- వర్షాలు, వరదల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదు
- కాలుష్య రహిత వాతావరణానికి, లేక్స్ ప్రొటెక్షన్, డెవలప్మెంట్‌కు చర్యలు చేపట్టాలి
- వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- పురాతన, నివాసయోగ్యంలేని భవనాలను కూల్చివేయాలి
- బక్రీద్ పండుగకు ఆయా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



మిగతా 3లో

## ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎల్లవేళలా కృషి చేస్తున్నానని, తన దృష్టికి తీసుకువచ్చే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ. వివేకానందని కలిసి పలు ఆహ్వానాలు, విన తులు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని మించిన అభివృద్ధితో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దితానన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా

# ప్రభుత్వ పాఠశాలలు

- ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన
- వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కార్యక్రమం
- హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటూ ప్రయోజకులు అవ్వాలనే మంచి ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచే విధంగా ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఆద్యాపకులు ఉండడంతో పాటు ప్రభుత్వ అన్ని రకాల మౌళిక సదుపాయులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన అందుతుందని తెలిపారు. చదువుల విషయంలో ప్రేవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు గట్టి పోటీ ఇస్తున్నాయన్నారు. కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలనే సంకల్పంతో పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక సదుపాయలు ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ హీర్యానాయక్, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాలత, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరిగితేనే

# ప్రజాస్వామ్యం బలోపేతం

- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలో మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరిగితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, బలమైన ప్రజాస్వామ్యం మహిళల హక్కులకు మద్దతు ఇస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్యెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ గౌర్ హాల్ లో బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం సమాఖ్య

మిగతా 3లో

## కంటైనర్‌లో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీకాకుళం జిల్లానుంచి భారీ కంటైనర్‌లో సుమారు 80కిపైగా గోవులను అక్రమంగా బహదూర్‌పురాలోగల వధశాలకు తీసుకువెళ్ళుతున్న కంటైనర్‌ను మంగళవారం అర్థరాత్రి గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌తోపాటు అతని బృందంకల్సి బెంగుళూర్ హైవే రోడ్డులో వాహనాలను తనిఖీ చేస్తుండగా, అందులోనుంచి ఓ భారీ కంటైనర్ వాహనంలో సుమారు 80కిపైగా దేశీ ఆవులు,గేదేలు,ఏద్దులను తరలిస్తుండగా, శంషాబాద్‌లోని పెద్ద షాపూర్‌వద్ద ఈ కంటైనర్‌ను ఆపి,తనిఖీ చేయగా, ఈ గోవులు కనిపించడంతో, వెంటనే శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, శంషాబాద్ పోలీసులు రంగంలోకి దిగి కంటైనర్‌లోనున్న దేశీ గోవులను స్వాధీనం చేసుకుని,డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవులను జియాగూడలోని సమర్థ నారాయణ ఆశ్రమంలోగల గోశాలలో అప్పగించడం జరిగిందని ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెంగుళూర్ జాతీయ రహదారిలో ఏక్కడ పోలీస్ చెక్ పోస్టులు లేకపోవడంవల్లనే, వేలాది గోవులను బక్రీద్ పండుగ రోజున వధించేందుకు సిద్ధమయ్యారని,రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠినంగా వ్యవహారించకపోవడంవల్లనే, యద్దేచ్ఛగా పాత నగరంలో గోవులను బక్రీద్ పండుగ రోజున వధించేందుకు అక్రమంగా ఇతర ప్రాంతాలనుంచి తీసుకువచ్చారని ఆయన చెప్పారు.

## ఆల్వాల్ బాలికల ఉన్నత పాఠ శాల దైనందిని (డైరీ )ఆవిష్కరణ



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అందరికి విద్య అందు బాటులో ఉండాలని, అన్ని ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచి, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్నీ అమలు చేస్తున్న కార్యక్రమం లో భాగంగా గురు వారం ఓల్డ్ ఆల్వాల్ బాలికల ఉన్నత పాఠశాల లో పాఠశాల దైనందినిని(డైరీ )తల్లితండ్రుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు 70% ఉత్తీర్ణతను సాధించారని, భవిష్యత్తులో కూడా ఇంతకంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణ తని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని, అందుకు విద్యార్థులు తరగతులకు గర్హాజర్ కాకుండా విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు తాగు జాగ్రత్తలు తీసుకోవాలని సుచూస్తున్నామని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థులకు, శ్రద్ధ, తల్లితండ్రులు పిల్లలు నడవడిక, ఎలాంటి అలవాట్లను చేసుకుంటున్నారు,, ఎలా చదువుతున్నారనే జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని వివరించారు. అతి త్వరలో విద్యార్థులందరికి యూనిఫామ్ లను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లి తండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అన్ని దానాలకెల్ల జ్ఞాన దానం ఎంతో ఉత్తమమైనది -ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసిపి జి శంకర్‌రాజు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంపదకంటే చదువు ఎంతో గొప్పదని,సంపదను మనం కాపాడుకోవాలని,చదువు మనల్ని కాపాడుతుం దని, అన్నదానం,వస్త్రదానం, ప్రాణదానంకన్నా జ్ఞాన దానం చాలా ఉత్తమమైనదని,విద్యతోపాటు వినయంగా ఉండడం ఎంతో ముఖ్యంఅని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏ.సి.పి. జి. శంకర్‌రాజు అన్నారు. బుధవారం ట్రాఫిక్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని పల్లవి మోడల్ స్కూల్,మడ్‌ఫోర్ట్‌లోని ప్రభుత్వ ప్రైమరీ,హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత ,నియమాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. జి. శంకర్ రాజు మాటా ్లడుతూ పిల్లలకు చిన్నతనంనుంచే ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రత, నియమాల గురించి పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. రహదారులపై క్రమ శిక్షణాగా వ్యవహారించాని, పిల్లలు రోడ్డు దాటేటప్పుడుఏ విధమైన జాగ్రత్తలు పాటించాలని,చిన్నత నంనుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని,పెద్దయిన తర్వాత వాటిని పాటించాలన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగిందని,రోడ్డు దాటేటప్పుడు తప్పకుండా జీబ్రా లైన్‌వద్ద మాత్రమే రోడ్‌ను దాటాలన్నారు. ఫుట్‌పాత్‌లనుఉపయోగించుకోవాలని,సిగ్నల్ జంప్ చేయరాదని, అందరు తప్పని సరిగ్గా హెల్మెట్‌ను ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని,ఇది చట్టరీత్యా నేరంఅని,18 సంవత్సరాలు నిండిత తర్వాత లైసెన్స్ తీసుకోవాలని,పిల్లలకు పాఠశాలకు పంపి ముందు,అవసరమైన అన్ని వివరాలను స్కూల్‌నుంచి సేకరించడం,వారి రవాణా ఏర్పాట్లు,స్కూల్ వాహనంలో మీ పిల్లలతోపాటుఉ వెళ్ళే ఇతర విద్యార్థులుఉ ఎంతో మంది ,ఉపాధ్యాయుల కాంట్రాక్ట్,డ్రైవర్ కాంట్రాక్ట్ అన్నింటిని తీసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి క్రమశిక్షణ అలవాటును చేసుకోవాలని,తల్లిదండ్రులను,గురువులను పూజించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పిల్లలు పాల్గొనగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుప్రదా,రేణు చక్రవర్తి,టీచర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న డిప్లోమా కోర్సులో ప్రవేశం కౌన్సిలింగ్ - ఎం.సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూడేళ్ళ పాలిటెక్నిక్ డిప్లోమా కోర్సును పూర్తి చేసేందుకుగాను నేరుగా ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలోకి ప్రవేశం పొందేందుకు ఇటీవల ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసి ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ఈనెల 8వ తేదినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిందని జూ పార్కులోని కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎం.సైదులు ఓ ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలోకూడ ఈనెల 8వ తేదినుంచి కౌన్సిలింగ్‌ను ప్రారంభించిందని, కౌన్సిలింగ్‌లో పాల్గొనే అభ్యర్థులు ప్రారంభంనుంచి,చివరివరకు ఒకే నెంబర్‌ను వినియోగించాలని ఆయన కోరారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ఈ సెట్‌కు సంబంధించిన హాల్ టిక్కెట్, ర్యాంక్ కార్డు,డిప్లోమా మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్స్,కుల,ఆదాయ, ధృవీకరణ పత్రాలను తీసుకురావాలన్నారు. ఈనెల 8వ తేదినుంచి11వ తేది టిజిఈసెట్.నిక్.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన అయి,స్లాట్ బుకింగ్ చేసుకున్న అభ్యర్థులకు వారికి కేటాయించిన తేదిల వారి ఈనెల 10వ తేదినుంచి 12వ తేదివరకు కళాశాల కళాశాల అభ్యర్థుల ధృవ పత్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ధృవ పత్రాల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు ఈనెల 10వ తేదినుంచి 14వ తేదివరకు ఆన్‌లైన్‌లో కళాశాలలలను వెబ్ ఆప్షన్‌ద్వారా ఏంపిక చేసుకోవాలన్నారు. ఈనెల 18వ తేది లోపు వెబ్ ఆప్షన్లు పెట్టుకున్న అభ్యర్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందని, సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 18వ తేదినుంచి 21వ తేదివరకు కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్,ఫీజు చెల్లింపు ప్రక్రియ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు తెలిపారు.

## ఘనంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు జన్మదిన వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో– ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్, 130–సుభాష్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు మన్నె రాజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మన్నె రాజును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని, ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## వర్షా కాలంలో ఉత్పన్నమయ్యే సమస్యలపై ఆల్వాల్ సర్కిల్ అధికారులతోసమావేశమైన కార్పొరేటర్లు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వర్షాలు జోరుగా కురుస్తున్నందున ఉత్పన్నమయ్యే సమస్యలపై ముందస్తు చెర్యలు చేపట్టెందుకు ఆల్వాల్ సర్కిల్ జి. హెచ్. ఎమ్. సి., ఉప కమిషనర్ మల్లారెడ్డి పారిశుద్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో గురువారం కార్పొరేటర్లు 134ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి,135, వెంకటాపురం డివిజన్ సభితా అనిల్ కిషోర్ లు సమావేశమాయ్యారు. వర్షాకాలం లో వచ్చే సమస్య లు, చేపట్టావలసిన ముందస్తు చర్యల పై అధికారులకు సూచనలు చెయ్యడం జరిగింది.కార్యక్రమంలో జి. హెచ్. ఎమ్. సి., అధికారులతో పాటు స్థానిక బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు

● ప్రైవేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందుకు సాగాలి ● సాహెబ్‌నగర్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత మైన విద్యా బోధన సాగుతుందని, అందుకోసం విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత పదువుల్లో ఉన్నారని గుర్తు చేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి పాల్గొని విద్యార్దులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పాఠశాలల్లో అన్నిరకాల మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్దులకు కావాల్సిన పుస్తకాలు, దుస్తులు అందిస్తుందని తెలిపారు. విద్యార్దులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓ హీర్యానాయక్, ప్రధానోపాధ్యాయులు దినేష్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాక్రిష్ణ, మమత, నాగలక్ష్మి, ఉపాధ్యాయుల మోర్చా కన్వీనర్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల పటిష్ఠతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - హిమాయత్ నగర్ బడిబాటలో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ - ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ విద్యాశాఖ నిర్వహించిన బడిబాటలో పాల్గొన్నారు. ఈ మేరకు బుధవారం హైదర్గూడా లోని సెయింట్ పీటర్స్ గవర్నమెంట్ స్కూల్లో డిప్యూటీ ఈవో విజయలక్ష్మితో కలిసి విద్యార్థులకు ఉచితంగా బుక్స్ మరియు యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకుని ఉన్నతంగా ఎదగాల న్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని ధైర్యం చెప్పారు. అబ్దుల్ కలాం నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని ఉన్నత స్థితికి చేరుకున్నా రని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతులను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఐఓఎస్ సుమన్, అమ్మ ఆదర్శ పాఠశాల ఎస్ఎల్ఎఫ్ చైర్ పర్సన్ అర్చన, ప్రధానోపాధ్యాయురాలు ఆస్మా నస్రీన్, పిఆర్ విద్యా లయ హెడ్మాస్టర్ రామన్ దేవి, జి జి హెచ్ ఎస్ హైదర్గూడా జె వి జి కే శర్మ, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జిహెచ్ఎంసికి అన్ని విధాల అండగా ఉంటుంది

**మొదటి పేజి తరువాయి :**జిహెచ్ఎంసి ఆయా శాఖల ఉన్నతాధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో, కమిషనర్ ఆమ్రపాలి కాటా తో కలిసి జిహెచ్ఎంసి మాన్ సూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్, శానిటేషన్, వెటర్నరీ, ఫుడ్ సేఫ్టీ, నాలా, యు బి డీ, బక్రీద్ ఏర్పాట్లు, తదితర అంశాలపై, సమీక్షించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఇన్చార్జి కమిషనర్ ఆమ్రపాలి జిహెచ్ఎంసి పరిధిలో మాన్సూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్ ను మంత్రికి వివరించారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత శాఖల అధికారులు, జోనల్ కమిషనర్ లతో సమీక్షించామని, ముందస్తు ఆయా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఆయా విభాగాల అధికారులు మాన్సూన్ సంసిద్ధత ప్రణాళికపై,చేపట్టిన చర్యల గురించి మంత్రికి వివరించారు. వర్షాకాలానికి ముందస్తుగా స్టార్మ్ వాటర్ నాలాలలో పూడికతీత తీయడంతో పాటు వాటర్ లాగింగ్ పాయింట్స్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని, జిహెచ్ఎంసి పరిధిలో 141 మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ గుర్తించామని, సమస్య పరిష్కారానికి పనులు చేపట్టామని తెలిపారు. అధిక వర్షాలు, వరదల నివారణ ముందస్తు చర్యలలో భాగంగా ప్రమాదాలు నాలాల వద్ద ప్రికాషన్స్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, మొబైల్ ఎమర్జెన్సీ టీమ్స్ ను ఏర్పాటు చేసి 24 గంటలు అప్రమత్తతతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వల్నరబుల్ నాలా ప్రమాదాలు జరగకుండా నాలా అడిట్ చర్యలు తీసుకోవడం జరిగిందని , ఒక్కొక్క ఏరియా కు ఇంచార్జ్ ఆఫీసర్లుగా 203 మంది అధికారులకు నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి లోని 12 లొకేషన్స్ లో వాటర్ స్టాగ్నేషన్ క్లియర్ చేయడం కోసం సంపుల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు వివరించారు. పురాతన భవనాలు, కాంపౌండ్ వాల్స్ గుర్తించి కూల్చివేయడం, ఖాళీ చేయించడం, రిపేర్ చేయడంతో పాటు సీజ్ చేస్తున్నామని, సెల్లార్స్ కూడా గుర్తించి లేబర్ క్యాంప్స్ ఉంటే ఖాళీ చేయిస్తున్నామని, సెల్లార్ తవ్వడం ఈ సీజన్ లో బ్యాన్ చేశామని మంత్రికి సంబంధిత అధికారులు వివరించారు. డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్లను, డియప్ఆర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ముందస్తు సమాచారం ప్రజలకు ఇస్తున్నట్లు చెప్పారు. మ్యాన్ హోల్స్ వద్ద అన్ని విధాల సేఫ్టీ చర్యలు తీసుకుంటున్నామని, రౌండ్ ది క్లాక్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఏలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా, వర్షాకాలంలో ఎలాంటి ప్రకృ్యాఎతి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేలా అవసరమైన అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నామని విద్యుత్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రకృ్యాఎతి విపత్తులు, వర్షాలు వరదల వల్ల ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఆయా అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జిహెచ్ఎంసి కి అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందరం కలిసి పరిష్కరిద్దామన్నారు. పార్టీలకతీతంగా కార్పోరేటర్ల శాసన సభ్యులు అందరూ కలిసి రాజకీయాలకతీతంగా వర్షాలు పడినప్పుడు అస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూద్దామని అన్నారు. నాలాల్లో డి-సిల్టింగ్ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని, ప్రజలు కూడా నాలాలో వ్యర్థాలు వేయవద్దని, ప్రవాహం సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుక్కలతో నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, క్షేత్ర పరిధిలో పర్యవేక్షించాలన్నారు. రెస్టారెంట్లు, హోటలలో నాణ్యమైన, హైజనిక్ ఫుడ్ అందించేలా చూడాలని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ కి సంబంధించి ప్రతి జోన్ కు ఒక వాహనం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సంవత్సరం వన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా ప్రజలకు అవసరమైన, జామ, కారివేపాకు తో పాటు అడిగిన మొక్కలను ఇవ్వాలని సూచించారు. పబ్లిక్ గ్రీవెన్స్ కు సంబంధించినవి డిస్పో చేయాలని, లే క్స్ ప్రొటెక్షన్ పై దృ్యాఎష్టి సారించాలని, లేక్స్ డెవలప్మెంట్స్ సిఎస్ఆర్ కింద చేపట్టాలని, కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు అందించేలా చూడాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలన్నారు. చికెన్ పేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా జిహెచ్ఎంసి ఆదాయం పెంపొందించుకోవడానికి ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పురాతన భవనాలు, నివాసయోగ్యం లేని భవనాలు గుర్తించి కూల్చివేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో స్లమ్ ఏరియాలలో తిరిగి అక్కడికక్కడే సమస్య పరిష్కరించేలా ప్రణాళిక చేయాలని కోరారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆయా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... హైదరాబాద్ నగర అభివృ్యాఎద్ధి సహకరించాలని కోరారు మౌలిక సదుపాయాల కల్పన కు తోడ్పాటు అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ ఎన్ సి జియా ఉద్దీన్, ఈవీడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి సిఈ కోటేశ్వర రావు, సిఈ దేవానంద్, జోనల్ కమిషనర్లు, స్నేహ శబరిష్, అభిలాష అభినవ్, హేమంత్ సహదేవ్ రావు, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు కే శ్రీవాత్సవ, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏ సి పి లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరిగితేనే ప్రజాస్వామ్యం బలోపేతం

**మొదటి పేజి తరువాయి :**రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కూనంనేని సాంబశివ రావు ముఖ్యఅతిథిగా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ కార్యదర్శి డా. రజిని గౌరవ అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ... బీజేపీ నిరంకుశ పాలనలో మహిళలు భయంకరమైన ముప్పు ఎదుర్కొంటున్నారని, వారి జీవితాలు, స్వేచ్ఛ మరియు జీవనోపాధి దెబ్బతిన్నాయని అన్నారు. మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ధోరణి, ప్రజాస్వామ్యం మరియు లౌకికవాదం యొక్క రాజ్యాంగ సూత్రాలపై జరిగిన కఠోరమైన దాడులు, మహిళలు తమ పోరాటాల ద్వారా సంవత్సరాలుగా సాధించిన విజయాలను నష్టపరచాయని తెలిపారు. మహిళల పురోభివృద్ధికి అవసరమైన వాటిలో ఒకటి మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం అని, మహిళల పురోగతిని నిర్ధారించడంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉపాధి కోసం వెతుకుతున్న గ్రామీణ మహిళలకు ఎంఎన్ఆర్ఇజిఎ నిధులు కుదించడం, భారతదేశంలో 50 లక్షల మంది స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించకుండా మోదీ ప్రభుత్వం మోసం చేసిందని అయన దుయ్యబట్టారు. మహిళా రాజకీయ సాధికారత కోసం పార్లమెంట్ లో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా బీజేపీ బుట్ట దాఖలు చేసిందని తెలిపారు. పేద ప్రజలకు ఉద్యోగ ఉపాధినిచ్చే అన్ని రంగాలను మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విధ్వంసం చేస్తుందని అయన మండిపడ్డారు. మెజారిటీ లేకుండా అడ్డదారిన మళ్ళి మోదీ అధికారంలోకి రావడం, మోదీ నిరంకుశ పాలనను పారద్రోలేందుకు అన్ని లౌకిక మరియు ప్రజాస్వామ్య శక్తులు ఏకమై బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళల పురోగతికి ప్రత్యామ్నాయ దృష్టితో లౌకిక మరియు ప్రగతిశీల భారతదేశాన్ని కాపాడే పోరాటాలు ప్రజాస్వామ్య మహిళా సంఘాలు రాజీపడకుండా నిర్మించాలని కూనంనేని సాంబశివ రావు కోరారు. డా. రజిని మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వ విధానాల ప్రభావం దేశవ్యాప్తంగా మహిళల పరిస్థితిని మరింత దిగజార్చిందని, ఆకలి, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, పెరుగుతున్న మతపరమైన మరియు కులతత్వ దాడులు మహిళలను మరింత కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బిజెపి-ఆర్ఎస్ఎస్‌ల హిందుత్వ రాజకీయాలు ముఖ్యంగా గత పదేళ్లలో మహిళలపై హింస దారుణంగా పెరగడానికి దారితీశాయని, బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ మహిళలపై నేరాల రేటు జాబితా అగ్రస్థానంలో ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పశ్యపద్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఛాయాదేవి, సహాయ కార్యదర్శి ముడుపు నళిని రెడ్డి, ఏండి ఫైమీద, కోశాధికారి జె లక్ష్మి, నాయకురాళ్లు పోటు కళావతి, మున్నా లక్ష్మి కుమారి, మల్లేశ్వరి, కిన్నెర మల్లవ్వ, పడాలి నళిని, రొయ్యల గిరిజ, కరీష రత్నకుమారి, చంద్రకళ, పద్మ, పొన్నగంటి లావణ్య, అమీనా, జాటు ధనలక్ష్మి, హైమావతి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు

# రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ బోర్డు 06 జూలైని 3:1 బోనస్ ఇష్యూ కోసం రికార్డ్ డేట్‌గా సెట్ చేసింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇ ం ట ర్మీ డి య ె ం ట్ ల ు (కే.ఎస్.ఎం లు మరియు సి.అర్.ఎం లు) మరియు ఏ .పి.ఐ ట్రేడింగ్‌కు అవసరమైన అనేక ఇతర ముడి పదార్థాల ట్రేడింగ్‌లో నిమగ్నమై ఉన్న రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ షేర్ల బోనస్ జారీకి రికార్డు తేదీని 06 జూలై 2024గా సెట్ చేస్తుంది (వాటాదారులు ఆమోదించినట్లయితే. ఏ.జి.ఎం) సభ్యులు మరియు సంబంధిత అధికారుల ఆమోదానికి లోబడి, ఈ ప్రయోజనం కోసం నిర్ణయించిన రికార్డ్ తేదీ నాటికి నిర్వహించబడిన ప్రతి 1 ఈక్విటీ షేర్‌కు 3 ఈక్విటీ షేర్ల బోనస్ ఇష్యూని ఇటీవల బోర్డు ఆమోదించింది మరియు సిఫార్సు చేసింది. 31 మార్చి 2024తో ముగిసిన సంవత్సరానికి, కంపెనీ ఆదాయాలు రూ. 4042 కోట్లు, సంవత్సరానికి 692% వృద్ధి సాధించింది అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ ఏ .పి.ఐ ఇంటర్మీడియట్‌లు (కే.ఎస్.ఎం లు మరియు సి.పి.ఎం లు) మరియు ఏ .పి.ఐ ట్రేడింగ్‌కు అవసరమైన అనేక ఇతర ముడి పదార్థాలను వ్యాపారం చేయడంలో నిమగ్నమై ఉన్న కంపెనీ, అమైనో ఐసోఫ్తాలిక్ యాసిడ్, టెల్లూరియం ఆక్సైడ్, గ్రిగ్నార్డ్ ఆక్సైడ్, గ్రిగ్నార్డ్ ఆక్సైడ్, ఫార్మాస్యూటికల్ మరియు హెల్త్‌కేర్ డొమైన్‌లలో తన పనితీరును మరియు ఉనికిని పెంచుకుంది. అయోడిన్, సెలీనియం మెటల్ పౌడర్, ట్రైమెథైల్సల్ఫోక్సోనియం అయోడైడ్ ఒక ప్రముఖ కాంట్రాక్ట్ వ్యాపారిగా మరియు అధునాతన ఇంటర్మీడియట్‌లు మరియు ఏ .పి.ఐ ల బ్రాండ్ యజమానిగా, రెమీడియం దాని నమూనాను ఇంటర్మీడియట్‌లు మరియు ఏ .పి.ఐ లట్రే డింగ్‌లోకి మార్చింది.
"నిశ్శబ్దంలో కష్టపడి పనిచేయడం మరియు విజయాన్ని సందడి చేయనివ్వడం" అని నమ్మే దాని ఛైర్మన్ యొక్క నీతిని ప్రతిబింబిస్తూ, రెమిడియం రాజీపడని నాణ్యతా ప్రమాణాలను నిలబెట్టడానికి అంకితం చేయబడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులకు మరియు సమాజాలకు ప్రత్యేక విలువను అందించే ఇంటర్మీడియట్‌లు (కే.ఎస్.ఎం %డ% సి.అర్.ఎం లు) మరియు ఏ .పి.ఐ లను అభివృద్ధి చేయడంలో నిబద్ధతతో రెమీడియం పరిశ్రమ యొక్క బెంచ్‌మార్క్‌లను స్థిరంగా పెంచింది.



రేవంత్ సైన్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.
: మేజర్ న్యూస్ కొంపల్లి

# ఓటు హక్కు వినియోగించుకోండి - కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కండి

## అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

## రైలు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## ఎన్జీఓస్‌కాలనీ జాయింట్ సెక్రటరీ అభ్యర్థి

## సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో జాయింట్ సెక్ర టరీ పదవికి పోటీ చేస్తున్నానని నిరతరం ప్రజల మధ్య ఉండే తనను ఆశీర్వదించాలని రైలు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ఓటర్లను కోరారు. గత నలభై సంవత్సరాలుగా కాలనీలో ఉంటు కాలనీ సమస్యలు తెలిసిన వాడిగా కాలనీ సంక్షేమం కోసం నిరంతరం పోరాడే వ్యక్తిగా ప్రజల మధ్యనే ఉంటానని తనను గెలిపించి కాలనీకి సేవలందించే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈనెల 16వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే కాలనీ ఎన్నికలలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని తద్వారా కాలనీ అభివృద్దిలో బాగస్వాములు కావాలిని ఈ సందర్భంగా మూర్తి కోరారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

## జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలనీ శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు.బుధవారం మియాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన జిహెచ్ఎంసి, అధికారులతో ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో సమీక్షా సమావేశం కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్ల లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు, చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా శంకుస్థాపన చేసి వదిలేసిన పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని , యుద్దప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని ప్రభుత్వ విప్ గాంధీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ శ్రీనివాస్, ఈఈ కెవిఎస్ రాజు , డీఈలు రమేష్, దుర్గాప్రసాద్, స్రవంతి , రమేష్, విశాలాక్షి, ఏఈ లు సునీల్ , జగదీష్, ప్రశాంత్, ప్రతాప్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్‌లో గంజాయి విక్రయిస్తున్న మైనర్ వ్యక్తి అరెస్ట్

## 2.5 కిలోల గంజాయి స్వాధీనం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంటలో గంజాయి విక్రయి స్తున్న వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఆల్వాల్ పోలీసులు తెలిపారు. ఆల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతు కుంట లో గంజాయి విక్రయం జరుగుతుందన్న సమాచారం మేరకు ఆల్వాల్ పోలీసులు నిఘావేసి సోదాలు నిర్వహించి మైనర్ వ్య క్తిని ఆదువు లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. సంఘటన స్థలంలో అతనినుండి 2.5 కిలోల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఆచార్య టి.గౌరీశంకర్‌కు రావూరి భరద్వాజ పురస్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్‌కు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత రావూరి భరద్వాజ స్మారక సాహితీపురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు సంస్థ ఛైర్మెన్ గుడిబండి వెంకటరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. రూ.10వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేస్తున్నట్లుగా తెలిపారు. రావూరి కాంతమ్మ స్మారక సంగీత సేవా పురస్కారాన్ని డి.సురేఖామూర్తికి ప్రదానం చేస్తున్నారు. రూ.5వేల నగదు పురస్కారాన్ని అందజేస్తున్నట్లు జీవీఆర్ తెలిపారు. జస్టిస్ బి.శేషశయనారెడ్డి,డా.జె.చెన్నయ్య, డా.ఈమని శివనాగిరెడ్డి, రావూరి వెంకట కోటేశ్వరరావు(డా.రావూరి భరద్వాజ,రావూరి కాంతమ్మ ట్రస్టు ఛైర్మెన్) అతిథులుగా పాల్గొంటున్నారు. శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ చిల్లాశివపార్వతిచే సినీసంగీత విభావరి, బేబి శేషబట్టార్ ఆరోహి శరణ్య చే సంప్రదాయ నృత్యప్రదర్శన ఏర్పాటుచేసామన్నారు. ఈమేరకు గుడిబండి వెంకటరెడ్డి తో పాటు వివి రాఘవరెడ్డి (సంస్థ ప్రధాన కార్యదర్శి) తెలిపారు. జూలై5న త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కూడా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వివిధ డివిజన్ల లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారి సమస్యలను చెప్పడం జరిగింది. మరి కొందరు ఇచ్చిన మాట తప్పకుండా వారి సమస్యలను తీర్చారని కృతజ్ఞతతో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆనందాన్ని వ్యక్తపరిచి సన్మానించారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేను మీలో ఒకడిని మీకు ఎటువంటి సమస్యలు ఉన్న నేను మీ వెన్నంటే నిలబడి ఆ సమస్యను తీర్చడానికి నా వంతు నేను కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.



# పయ్యావుల సత్తయ్యకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో పయ్యావుల సత్తయ్య పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పయ్యావుల సత్తయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులందరి మధ్య జరిగినందుకు సత్తయ్య ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం, దేవరుప్పుల కుమార్, దేవరుప్పుల విజయ్ కుమార్, సత్యనారాయణ, దేవరుప్పుల బాలకృష్ణ, నక్క రమేష్, మల్లేష్ గౌడ్, నామాల కృష్ణ, వెంకటేశ్వర్లు, హంశరాం, దేవేందర్, గంగాధర్, ఆర్టీసీ రాములు, పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి

## కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 32 డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా గ్రీన్ ఫీల్డ్ రోడ్ అమర కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలైన రేపటి పౌరుల భవిష్యత్తు, తద్వారా దేశ గమనాన్ని నిర్ణయించేది ఉపాధ్యాయులేనని, ఉత్తమ గురువులే ఉత్తమమైన పౌరులను సమాజానికి అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అమర పద్మజ, రాకేష్, 32 డివిజన్ అధ్యక్షులు అశోక్ 32 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు వివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌ను కార్మికులందరూ వినియోగించుకోవాలి : ఏఐటీయూసీ




జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : ఉచిత మెడికల్ కాంప్ ను కార్మికులందరూ వినియోగించుకోవాలని ఏఐటీయూసీ సభ్యులు కార్మికులకు సూచించారు. బుధవారం జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన మెడికల్ అసిస్టెన్స్ ద్వారా కార్మికులందరికీ ఉచిత రక్త పరీక్ష నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున నిర్వహించే ఈ మెడికల్ కాంప్ ను ప్రతి ఒక్క కార్మికుడు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గుండె, కిడ్నీ సంభందిత కాన్సర్, మధుమేహ, బి.పి తదితర పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు పుజ్జిని హరినాథ్ రావు, సి.పి.ఐ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, భవన నిర్మాణ కార్మికుల సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్ష, కార్యదర్శులు సామ్యూల్, ముసలయ్య, నాయకులు యాదగిరి , రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమగ్ర కులగణనను తక్షణమే ప్రారంభించాలి

▶▶ కులగణన పై ఈనెల 14న బీసీ ల భవిష్యత్తు సమావేశం ▶▶ జూన్ మూడవ వారంలో రాష్ట్రవ్యాప్తంగా బిసిల బస్సు యాత్ర

▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున జీవో నెంబర్ 26 ప్రకారం సమగ్ర కుల గణన కోసం ప్రత్యేక కమిషన్ వెంటనే నియమించి ఇంటింటికి వె ళ్లి సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు .రాష్ట్రంలో కుల గణన నిర్వహించి, కుల జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే రాష్ట్ర క్యాబినెట్లో మరియు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కుల గణనను మొదలుపెట్టడానికి ప్రభుత్వం జీవో నెంబర్ 26ను తీసుకొచ్చి కుల గణన నిర్వహణకు 150 కోట్ల బడ్జెట్ను కూడా విడుదల చేసిందని ఆయన సంధర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంలు బీసీ కుల గణనకు యుద్ధ ప్రాతిపదికను చర్యలు తీసుకున్నందుకు వారికి జాజుల ధన్యవాదాలు తెలిపారు . ప్రస్థుతం కాంగ్రెస్ పాలనలొ వంద రోజుల్లోనే కులగనన కోసం అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పార్లమెంటు ఎన్నికలు రావడంతో కులగణన ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. జూన్ 5వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఎన్నికల కోడ్ మునిసిపోయినందున తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సామాజిక ఆర్థిక కులగన నిర్వహించడానికి ఒక ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేసి కమిషన్ ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటింటి సర్వే నిర్వహించి కులాల జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆయన కోరారు. కులగనన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచుతారని విశ్వాసం బీసీలకు ఉందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద బీసీలకు పూర్తి నమ్మకం ఉందన్నారు .ఇతర రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించినందున ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఏ పద్ధతిలోనైనా బీసీ రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 14వ తేదీన హైదరాబాదులోని అఖిలపక్ష బీసీ కుల సంఘాలతో విశ్వసాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో బస్సు యాత్ర చేపట్టి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ ,బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా ,బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి ,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏరియా శ్రీనివాస్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గ గౌడ్, బీసీ మహిళా సంఘం గ్రేటర్ అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ,ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, బీసీ నేతలు పూజ మల్లికార్జున యాదవ్, ఆనుగంటి విజయ్, పాలకూరి కిరణ్, ఇంద్రం రజక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

▶▶ చదువులలో రాణించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి ▶▶ బడిబాట కార్యక్రమంలో కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్ బి నగర్ నియోకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చంపాపేట్ పాఠ్య పుస్తకాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సకాలంలో సర్కారు అందించే సదుపాయాలను అందిపుచ్చుకొని చదువుకోవాలని పేర్కొన్నారు. చదువుతోపాటు ఇష్టమైన రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పిల్లలకు సహకరించాలని అన్నారు. చిన్నారులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఉపాధ్యాయులు వెన్నంటి ఉండాలన్నారు. అలాగే పిల్లల స్థాయిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలన్నారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమాలు తీసుకోవడం వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీ భవిష్యత్తు, చదువుల కోసం మీ తల్లిదండ్రులు ఎంతో శ్రమిస్తున్నారని వారు కన్న కళలను నిజం చేస్తూ యువత ఎలాంటి పెడదోవ పట్టకుండా బాగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనే సూచించారు.ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచి రెడ్డి అనంత రెడ్డి, ఏ.ఏ.పి.సి చైర్మన్ పోల్దాస్ చంద్రమ్మ, మరియు భాగ్య లక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మి, సుధేష్ణ, అజిత, వెంకటదేవి, జ్యోతి, రజిత, రామ్ రెడ్డి, నంద్యాల కావ్య, బీజేపీ చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనిర్ నాయకులు రాంపురం శ్రీనివాస్, బనుక రమేష్, బిహారీ ప్రసాద్, అంజి, రామ్ అంజి, శివ, రంగా రెడ్డి, నరసింహ, రాజ్ వర్ధన్ రెడ్డి, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ ఎగ్జామినేషన్స్‌లో శాంటా మారియా విద్యార్థుల అద్భుత ప్రతిభ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎగ్జామినేషన్స్ 2024లో శాంటా మారియా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఐజీసీఎస్ఈ (ఇంటర్నేషనల్ జనరల్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎద్యుకేషన్), ఏ లెవల్ పరీక్షలలోని వివిధ సబ్జెక్టుల్లో రాణించారు. ఐజీసీఎస్ఈ పరీక్షలకు 88 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందరూ ఉత్తీర్ణత సాధించారు. 67 శాతం మంది విద్యార్థులు ఐసీఈ విశిష్ట అవార్డులు, 33 శాతం మంది ఐసీఈ మెరిట్ అవార్డులు సాధించారు. సుమారు 90 శాతం మంది విద్యార్థులు సీ, అంతకంటే పైన గ్రేడ్‌లు పొందారు.ఇద్దరు విద్యార్థులు గణితంలో 99 శాతం సాధించారు. ఇద్దరు విద్యార్థులు రెండో భాషగా (ఈఎస్ఎల్) ఆంగ్లంలో 99 శాతం స్కోరు పొందారు. ఐజీసీఎస్ఈ గ్రేడ్ పంపిణీలో 26.71 శాతం మంది విద్యార్థులు ఏ (90 అంతకు పైగా), 32.49 శాతం ఏ (80-89), 16.96 శాతం స్కోర్ బీ (70-79), 12.45 శాతం సీ (60-69) స్కోర్‌లు సాధించారు. ఏ లెవెల్‌లో 73 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో అత్యుత్తమంగా 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. 4 ఏలు సాధించిన అనురాగ్, 3 ఏలు సాధించిన గౌహిత్, అక్షత్ ఉన్నారు.మిహిర్, జయశ్రీ ఒక్కొక్కరు 4 ఏలు సాధించారు. అయాన్, అభినవ్, అరియాన్న, విశ్వ జయంత్, అనహిత, హాసిని, రాధిక, సక్షం ఒక్కొక్కరు 3 ఏలు సంపాదించారు. ఐజీసీఎస్ఈ విద్యార్థులు అన్విత, ధృతి ఒక్కొక్కరు 7 ఏలు పొందారు. దియా, మౌక్తిక, శ్రేయ, తన్వి, అథర్వ్ ఒక్కొక్కరు 6 ఏలు సంపాదించారు. ఆరవ్, నిహారిక, నందిని, సాత్విక, ప్రద్యు, మాన్విక్, శ్రియ ఒక్కొక్కరు 5 ఏలు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థి అనురాగ్ మాట్లాడుతూ ఈ ఫలితాలు మా కష్టానికి, మా ఉపాధ్యాయుల అంకితభావానికి, మా తల్లిదండ్రుల తిరుగులేని మద్దతుకు నిదర్శనమన్నారు. శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌లో అకడమిక్ ఎక్సలెన్స్‌కు ఉన్న నిబద్ధత తిరుగులేనిదన్నారు. ఇది ఉజ్వల భవిష్యత్తు కోసం మమ్మల్ని సిద్ధం చేసిందన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హేమ సంజయ్ మాట్లాడుతూ ఈ పరీక్షలలో మా విద్యార్థులు సాధించిన విజయాలు చాలా విలువైనవన్నారు. పట్టుదల, సంకల్పానికి నిదర్శనమన్నారు. మేధో పెరుగుదల, వికాసాన్ని పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడానికి ఎల్లవేళలా ప్రయత్నిస్తూ ఉంటామన్నారు.

## ఆర్కేపురం డివిజన్ అల్కాపూరి కాలనిలో హార్కరే వెంకట రమణారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితమ్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :ఆర్కేపురం డివిజన్ సీనియర్ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ బి అర్ ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్ బావ అయినా అల్కాపూరి నివాసి రమణారావు గత ఆదివారం రోజున ఆకస్మాత్తుగా మరణించారు, విషయం తెలుకొన్న మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు వెళ్లి వారి కుటుంబసభ్యులైన భార్య సుహాసిని, కుమారులు కార్తీక్, ప్రతిక్, మౌనిక్ రావు లను పరామర్శించారు ఈ కార్యక్రమం లో మురుకుంట్ల విజయభారతి, డివిజన్ %దీతీం% అధ్యక్షుడు పెండ్యాల నగేష్ నాయకులు సాజీద్ గొడుగు శ్రీనివాస్ నెలకొండ శ్రీనివాస్ రెడ్డి రాం నర్సింహా గౌడ్ కంచర్ల శేఖర్ జై్రశీమ్మనారాయణ పెంబర్తీ శ్రీనివాస్ మహేందర్ కుమార్ లిక్కి ఊర్మిళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ మహంకాళి నగర్ లోని సీసీ రోడ్ల కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై త్వరలో నిర్మాణ పనులు మొదలుకానున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ వద్ద సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ అక్కడ వాటర్ లికేజీని గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి లీకేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ సీసీ రోడ్డు విషయమై కాంట్రాక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు. అతిత్వరలో నిర్మాణ పనులు మొదలుపెట్టి, జంక్షన్ రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన తరువాత వాహనదారులు కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా ప్రయాణం సాఫీగా చేయవచ్చని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట్ నాయక్, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఉత్సాహంగా ప్రారంభమైన పాఠశాల మొదటి రోజు



జుబ్లీహిల్స్. మేజర్ న్యూస్: కృష్ణానగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో వేసవి సెలవుల తర్వాత బుధవారం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. పాఠశాల అంటేనే పిల్లలు, కానీ పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా ఆహ్వా నించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్టూన్ క్యారెక్టర్స్ ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. చిన్నారులతో వారి తల్లిదండ్రులతో పాఠశాల ప్రాంగణం సందడి నెలకొంది.పాఠశాల ప్రాంగణంలో చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన సెల్ఫి స్టాండ్, ఫింగర్ప్రింట్ మొదలైన ప్రతి ఒక్కటి చిన్నారుల జీవితంలో మరుపురాని గుర్తుగా నిలిచిపోయేది లా ఉంది . పాఠశాలలో మొదటిసారి అడుగుపెట్టి, జీవితంలో ఒక మెట్టు ఎక్కబోతున్న చిన్నారుల తల్లిదండ్రుల వదనంలో భావోద్వేగాలు కనిపించాయి. పాఠశాల ప్రాంగణం వరకు తల్లిదండ్రుల చేయి పట్టుకుని వచ్చిన చిన్నారులు టీచర్ చేయి పట్టుకొని వెళ్లడం చూసిన తల్లిదండ్రుల వదనంలో సంతోషం వికసించింది. పాఠశాల సమ్మర్ క్యాంపులో వారు సందర్శించిన స్థలాలలో కలిగిన అనుభవాలను, అనుభూతులను స్నేహితులతో పంచుకోవాలన్న ఉత్సాహం కనిపించింది. కరోనా తర్వాత తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను తీసుకున్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పిల్లలకు సృజనాత్మకత, ఇతరులతో సంభాషించే విధానం,ఆత్మవిశ్వాసం, అందరితో కలిసిపోవడం అనే అంశాలపైన అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రతిష్ఠాత్మకమైన ఆర్డర్‌ను గెలుచుకున్న తోషిబా జాన్సన్ ఎలివేటర్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఎలివేటర్ మరియు ఎస్కలేటర్ కంపెనీ, తోషిబా జాన్సన్ ఎలివేటర్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (టిజెఈఐ), ట్యూలిప్ గ్రూప్ ప్లాంటినమ్ కలెక్షన్ – ట్యూలిప్ మొన్సెల్లాకు 60 హై-స్పీడ్ ఎల్‌కాస్మో-ఐఐఐఎల్ ఎలివేటర్ లను సరఫరా చేసే ప్రతిష్టాత్మకమైన ఆర్డర్‌ను గెలుచుకున్నట్లు ఈ రోజు ప్రకటించింది. ట్యూలిప్ మొన్సెల్లా గురుగ్రామ్‌లోని ప్రధాన ప్రాంతాలలో ఒకటైన గోల్ఫ్ కోర్స్ రోడ్‌లోని అత్యంత విలాసవంతమైన ప్రాజెక్ట్, ఇది ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ క్రింద ఉన్న 20 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ మిశ్రమఉపయోగాల గ్రూప్ హౌసింగ్ డెవలెప్మెంట్‌లో ప్రతి టవర్ 36 నుండి 40 అంతస్తులతో 145 మీటర్ల ఎత్తున రాజసంగా నిలబడి ఉండే 10 టవర్‌లు ఉన్నాయి. 14 పరిమిత యూనిట్లను కలిగిన ప్రత్యేకమైన వాణిజ్య టవర్ కూడా ఉంది. సంపదకు శిఖరంగా సూచించే ప్రసిద్ధమైన స్కై హబ్ కూడా ఇందులో ఉంది. ఈ కొత్త భాగస్వామ్యం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కత్సుహికో సాటో, మేనేజింగ్ డైరెక్టర్, టిజెఈఐ, మా విలువైన వినియోగదారుల అంచనాలను మించేలా అత్యుత్తమ ఎలివేటర్లను నిరంతరంగా అందించడానికి తోషిబా ఎల్లవుడూ కట్టుబడి ఉంది. తోషిబా ఎలివేటర్లపై ట్యూలిప్ ఇన్ఫ్రాటెక్ చూపిన విశ్వాసం, ఆకర్షణీయమైన మరియు విలాసవంతమైన పట్టణ వాతావరణంలో ప్రజలు సజావుగా, సురక్షితంగా, సౌకర్యంగా మరియు వేగవంతంగా కదలడానికి సహాయపడే మా సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ట్యూలిప్ ఇన్ఫ్రాటెక్ భాగస్వామిగా ఎంపికైనందుకు మాకు గౌరవకారణం మరియు మేము ఈ బాధ్యతను గర్వంగా స్వీకరిస్తున్నాము, మేము ఇన్‌స్టాల్ చేసే ప్రతి ఎలివేటర్ నాణ్యత, భద్రత, విశ్వసనీయత మరియు అందంలో తోషిబా ప్రమాణాలను అందుకునేలా నిర్ధారిస్తాము అని అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ జైన్, సియండి, ట్యూలిప్ ఇన్ఫ్రాటెక్, మాట్లాడుతూ ట్యూలిప్ విలాసవంతమైన నివాస ప్రాజెక్టలలో, ప్రతి విషయానికి ప్రాధాన్యత ఇస్తాము. ఈ సూత్రాన్ని పాటిస్తూ, మొన్సెల్లాలో జరిగే ప్రతి ఇన్‌స్టాలేషన్ ఒక ఆర్కిటెక్చర్ కళాఖండంగా, అనుకూలత మరియు సౌకర్యాల కలయికగా ఉంటుంది. విలాసవంతమైన ప్రాంతాలలో, సమయం చాలా విలువైనది, ఈ విలాసవంతమైన అనుభవానికి ఎలివేటర్లు చాలా కీలకమైనవి. తోషిబా ఎలివేటర్లు నాజూకైన డిజైన్, ఇంటలిజెంట్ సిస్టమ్‌లు మరియు నిశ్శబ్దమైన పనితీరు కలయికతో, విలాసం మరియు సౌకర్యం పరిపూర్ణమైన సమన్వయంతో ఉండే వాతావరణాన్ని సృష్టిస్తాయి. వీటి సాటిలేని సాంకేతికత మరియు సృజనాత్మకత వీటిని అద్భుతమైన అనుభవాలను అందించగల పరిపూర్ణ భాగస్వామిని చేస్తాయి, అని అన్నారు.

# లార్డ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హోస్ట్ ప్రారంభ హ్యాక్‌ప్రెక్స్ 36-గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణలో మొదటిసారిగా, హైదరాబాద్లోని లార్డ్స ఇన్స్టిట్యూట్ ఆఫ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జూన్ 8 ఉదయం 8 నుండి 20 జూన్ 20 రాత్ర 8 గంటల వరకు 36హెచ్.అర్. హ్యాకతన్ ను నీర్వహించబ డింది. హైదరాబాద్, 9 జూన్, 2024: భారతదేశంలోని 80 నగరాల నుండి మొత్తం 2500 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకో గా, వారిలో 550 మంది విద్యార్థులను వారి ప్రొఫైల్ ఆధారంగా ఖరారు చేశారు. మొత్తం 550 మంది విద్యార్థులు హ్యాకథాన్ కోసం వచ్చారు మరియు వారిలో 200 మంది తెలంగాణ వెలుపల ఉన్న బెంగళూరు, ఢిల్లీ, చెన్నై మొదలైన నగరాల నుండి వచ్చారు. విద్యార్థులు బ్లాక్చెయిన్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఎంబెడెడ్ సిస్టమ్లు, డేటా సైన్స్ మొదలైన



అధునాతన సాంకేతికతలలో వారి నైపుణ్యాల ఆధారంగా 36 గంటల్లో ప్రాజెక్ట్ను సిద్ధం చేస్తారు. కళాశాల నిర్వహణ నుండి ఛ1,60,000/- నగదు ధర మరియు అమెరికన్ డాలర్లు 1000 హ్యాకథాన్ ముగింపులో ఉత్తమ ప్రాజెక్టకు స్పాన్సర్ల నుండి అందజేయబడుతుంది. లార్డ్స క్యాంపస్లోనే పాల్గొనేవారికి ఉచిత ఆహారం మరియు వసతి అందించబడుతుంది మేనేజ్మెంట్ మద్దతుతో లార్డ్స్లోని ప్రతిభావంతులైన విద్యార్థులచే హ్యాకథాన్ పూర్తిగా నిర్వహించబడింది. ఈవెంట్ని గిట్ హబ్ , హ్యాక్ క్వెస్ట్ , కేటలాగ్ , తేజోస్, తేజస్ మొదలైనవి కూడా స్పాన్సర్ చేస్తాయి. లార్డ్స తెలంగాణలోని ప్రముఖ అటానమస్ ముస్లిం మైనారిటీ ఇంజినీరింగ్ సంస్థ.

## అల్వాలో డ్రైనేజీ, మంచినీటి సరఫరా, సమస్యలపై జలమండలి జిఎమ్‌తో సమావేశమైన ఎమ్ఎల్ఏ, కార్పొరేటర్లు

### వినతి పత్రం అందజేత



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ లోని డివిజన్ ల లోని పలు కాలనిల్లో ప్రజలు మంచినీటి సరఫరా, మురుగునిటీ పారుదల సమస్యలతో సతమౌతున్నారని సమస్యలను గుర్తించి సత్వర చర్యలు చేపట్టాలని జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కార్యాలయం సైనికపురి లో మల్కాజ్ గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు 134, డివిజన్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి,135 డివిజన్ కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ లు,గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎమ్. పి స్థానానికి పోటీలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డి, బి. ఆర్. ఎస్ స్థానిక నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఆల్వాల్ సర్కిల్ లోని చాలా కాలనీ లలో మురుగునిటీ పారుదల, మంచినీటి సరఫరా లో అనేక సమస్యలు ఆయా కాలనివాసులు ఎదుర్కుంటున్నారని, చాలాకాలం క్రితం వేసిన మురుగునిటి పారుదల పైప్ లైన్లు మంచినీటిని సరఫరా చేస్తున్న పైప్ లైన్లు పెరిగిన జనాభాకానుగుణంగా అవసరాలకు సర్పడా లేకపోవడం తో సమస్యలు ఉత్పన్నామౌతున్నాయని తెలిపారు. పైపుల నిండివి సరిపడా లేకపోవడం తో మురుగునిరు బయటికి ప్రవహించి జనావాసా ల్లోకి ప్రవహించడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సత్వరం సమస్యల పరిష్కారం కోసం చెర్యలు చేపట్టాలని, పాత పైపులను తొలగించి ఎక్కువ నిండివి కలిగిన మంచినీటి సరఫరా పైపులను అలాగే మురుగునిటీ పారుదల పైపులను కూడా ఏర్పారచాలని కోరారు. ఈ మేరకు ఎమ్. ఎల్. ఏ., కార్పొరేటర్లు లు జలమండలి అధికారి సునీల్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రంలో జగదీష్ గౌడ్, అనిల్ కిశోర్ గౌడ్, అంజయ్య, వెంకన్న, పరమేష్, గిరి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని పెంచుకోవడం హర్షణీయం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు యువత ఆసక్తి కనబర్చడం హర్షణీయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ డి మార్ట్ పక్కన కె. లక్ష్మణ్ రావు, మహేందర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లాక్ అండ్ వైట్ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ నేటి రోజుల్లో శరవేగంగా



అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో రెస్టారెంట్ వ్యాపారం ఒకటని, నిత్యం వినూత్న రుచులను విని యోగదారులకు అంది ంచి నప్పుడే వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు జల్దా లక్ష్మీనాథ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌రద్దీ లేకుండా చూడాలి

### ట్రాఫిక్‌పై జాయింట్ సీపీ జోయెల్ డేవిస్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : స్కూల్ విద్యార్థుల సేఫ్టీ, సెక్యూరిటీ అనేది ప్రధానమైనదని, పాఠశాలలు ప్రారంభం అవుతుండటంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు పాఠశాలల యాజమాన్యాలు కూడా సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవీస్ సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్, రోడ్డు ట్రాన్స్పోర్టు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్తో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల సేఫ్టీతో పాటు ఐటీ సెక్టార్లో ట్రాఫిక్ రద్దీ లేకుండా చూసేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఇందులో స్కూల్ బస్సులను తరచూ తనిఖీలు, స్కూల్ బస్సులలో జీపీఎస్ ట్రాకింగ్తో పాటు అగ్ని ప్రమాద నివారణకు, ఫస్ట్ ఎయిడ్, సీటు బెల్టులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా ఉండాలనే అంశంలోనూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు సురక్షితంగా బస్సులు ఎక్కడం, దిగడం అలవాటు చేసుకోనే విధంగా స్కూల్ యాజమాన్యాలు తరచూ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతుండాలని సూచించారు. బస్సు డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల ముందు ట్రాఫిక్ రద్దీ లేకుండా చూసుకోవాలని, స్కూల్ ఆవరణలోనే వాహనాలు పార్కింగ్ చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిష్ణాతులైన డ్రైవర్లను నియమించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిని నియమించుకోవద్దన్నారు. ట్రాఫిక్కు సంబంధించిన అంశాలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని స్కూల్ యాజమాన్యాలకు జాయింట్ సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## పంజాగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పంజాగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమాజిగూడ లోని జయా గార్డెన్ వద్ద వున్న బాబూ ఖాన్ బిల్డింగ్ సమీపం లో గుర్తు తెలియని వ్యక్తి మాసిపోయిన బట్టలతో అచేతనంగా పడి ఉండటంతో స్థానికుల పిర్యాదు రావడం తో తమ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అతను చనిపోయినట్లుగా గుర్తించారు. మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీకి తరలించారు. మృతునికి మరణానికి గల కారణాలు వైద్య పరీక్ష అనంతరం తెలుస్తాయని , మృతునికి సంబంధించిన వివరాలు ఏవైనా తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని దర్యాప్తు అధికారి వెంకటకృష్ణ తెలిపారు.

# మ్యూచువల్ ఫండ్ పంపిణీ వృత్తితో మహిళలకు సాధికారత

### - ఎన్ జే వెల్త్ సీఈవో మిస్బా బక్సముసా

హైదరాబాద్, మేజర్ న్యూస్: మ్యూచువల్ ఫండ్ పంపిణీ వృత్తితో మహిళలకు సాధికారత కల్పిస్తున్నట్లు ఎన్ జే వెల్త్ సీఈవో మిస్బా బక్సముసా తెలిపారు. ఇది మహిళలకు ఆర్థిక అవకాశాలు, ఇతరులపై సానుకూల ప్రభావం చూపే అవకాశాన్ని అందిస్తుందన్నారు. దేశంలో అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లలో ఒకటైన ఎన్ జే వెల్త్ మహిళల సామర్థ్యాన్ని అన్లాక్ చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. మ్యూచువల్ ఫండ్ పంపిణీ 'ట్రయల్ కమీషన్ల' ద్వారా అపరిమిత ఆదాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కమీషన్లు పెట్టుబడిదారుల పోర్ట్ఫోలియోల మార్కెట్ విలువతో ముడిపడి ఉంటాయన్నారు. క్లయింట్ల ప్రయోజనాల కోసం పని చేయడానికి ప్రోత్సహిస్తాయన్నారు. ఇది మహిళా పంపిణీదారులకు స్థిరమైన జీతాలు కాకుండా.. నైపుణ్యం, వ్యాపార చతురత ఆధారంగా బహుమతులు ఇవ్వడానికి అనుమతిస్తుందని తెలిపారు. మహిళలు తమ వ్యాపారాలు నిర్మించుకోవచ్చన్నారు. ఇది సపోర్టివ్ కమ్యూనిటీని పెంపొందించడమే కాకుండా మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును చూసుకునేలా చేస్తుందన్నారు.ఎన్ జే వెల్త్ కెరీర్ మార్గంలో ఆసక్తి ఉన్న మహిళలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. విస్తృతమైన నైపుణ్యం, వనరులతో ఔత్సాహిక మహిళా పంపిణీదారులకు వ్యాపారం స్థాపించడంలోనూ, అభివృద్ధి చేయడంలోనూ మార్గనిర్దేశం చేయగలదన్నారు. వ్యక్తిగతంగా వృత్తిపరంగా విజయం సాధించడంలో సహాయపడుతుందని తెలిపారు.

# కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి మహేష్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అడిషనల్ డీజీ లింగయ్య గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ... శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే విచ్చలవిడిగా బ్రాంచీలు నెలకొల్పుతూ విద్యార్థి తల్లిదండ్రుల నుండి కోట్లాది రూపాయలు దండుకుంటున్నాయని మండిపడ్డారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన కూడా విద్యార్థులను పాత సమస్యలే వెంటాడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నేటికీ పూర్తి స్థాయిలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు.స్కావెంజర్స్, అటెండర్స్ లేక పాఠశాలలు కూనరిల్లుతున్నాయన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలు లేని ఊరు ఉండదని గొప్పగా ప్రకటిస్తున్నా ప్రభుత్వ పని విధానం ఆ వైపుగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మరో వైపు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు.గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోషనీయమన్నారు. విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గౌతమ్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మంత్రి పదవి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపిన కేపిహెచ్‌బి జన సైనికులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని అన్నారు. దశాబ్ద కాలంగా పవన్ కళ్యాణ్ జన శ్రేణులు ప్రజల కొరకై పోరాడన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి 2024 అసెంబ్లీ ఎన్నికలలో జనసేన ,టిడిపి ,బిజెపి కూటమి నాయకత్వంలో జనసేన పార్టీ అధినాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 21 ఎమ్మెల్యేలు ఘనంగా విజయాన్ని సాధించారని ఆంధ్రప్రదేశ్ లో ప్రజా పాలన జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , పులగం సుబ్బు, బోగాది శేషగిరిరావు, పూషడపు సురేష్, శ్రీనివాస్ గోవింద, ఆవుల రంగబాబు, బండారి వెంకటేష్ , ఘంట నవీన్ , గుణశేఖర్, క్రాంతి కుమార్, వీర, నీరజ్ , మురళి , బాలాజీ , మరియు వీర మహిళలు ఎర్ర సత్యా, అడబాల లక్ష్మి , గాలి సునీత తదితరులు పాల్గొన్నారు.

# మిస్ ఇండియా-2024 టైటిల్‌ను గెలుచుకోవడం, విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉంది

### జెఎంజి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి మాదిరెడ్డి జగన్నాథం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బెంగుళూరులో జరిగిన వీనస్ స్టార్ లైట్ మూడో సీజన్‌లో మిస్ ఇండియా–2024 టైటిల్‌ను గెలుచుకోవడం మరియు విజేతగా నిలవడం చాలా గర్వంగా, సంతోషంగా ఉందని జెఎంజి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి మాదిరెడ్డి జగన్నాథం అన్నారు. బుధవారం అమీర్‌పేట చౌరస్తాలోని సంస్థ కార్యాలయంలో డాక్టర్ లిఖితరాజ్ దండును ఘనంగా సన్మానించారు. వీనస్ స్టార్ లైట్ సీజన్–3లో 29 రాష్ట్రాలకు చెందిన పోటీదారులు అన్ని విభాగాల్లో పోటీపడగా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకోవడం ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు తెలిపారు. కార్య క్రమంలో రాచకొండ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్లు పవన్‌కుమార్, నాయని గంగాధరరెడ్డి, సుధాకార్యాదవ్, భాగిరెడ్డి, విశ్వ ఐకానిక్ రియల్టీ ప్రాపర్టీస్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, ఇన్‌ఫినిటీ ఎస్తాటిక్స్ డైరెక్టర్ డాక్టర్ దివ్య, అర్ఫా ఆర్గనైజర్లు శివకుమార్, వెంకటేష్ గుప్త ,ఢమరుకం మూవీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# అత్యదిక లాభాల బాటలో స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి తన ఆదాయాలను ప్రకటించింది.12 జూన్: 2024 మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని రూ. 1069.67 లక్షలు, సంవత్సరానికి 200.31% వృద్ధి చెందింది అని సంస్థ ప్రతినిదులు తెలిపారు. ఇంతకుముందు, ఉన్నత విద్యను అభ్యసించే వ్యక్తులకు విద్యా రుణాలను అందించడానికి ఇషాన్ ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ సహకారం విద్యార్థులకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు వారి విద్యాపరమైన లక్ష్యాలను సాధించడానికి వారిని శక్తివంతం చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పోటీ రుణ ఎంపికలను అందించడానికి ఫిన్‌టెక్ కంపెనీ యొక్క వినూత్న ప్లాట్‌ఫారమ్ మరియు స్టూడెంట్ ఫైనాన్సింగ్‌లో నైపుణ్యాన్ని పొందుతుంది. ఈ రుణాలు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు మరియు ఇతర విద్యా ఖర్చులను కవర్ చేస్తాయి, ఆర్థిక పరిమితులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుకోవడానికి ఆటంకం కలిగించవని నిర్ధారిస్తుంది.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉంది. ప్రతి క్లయింట్ యొక్క ప్రత్యేకతను ఆలింగనం చేసుకుంటూ, వ్యక్తిగతీకరించిన, వృత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృషి చేస్తుంది. ప్రతి పరస్పర చర్యలో చైతన్యాన్ని వెదజల్లుతూ అత్యుత్తమ వృత్తిపరమైన నిబంధనలు మరియు అభ్యాసాలకు కఠినంగా కట్టుబడి, ప్రతి క్లయింట్‌కు ఇది అచంచలమైన నిబద్ధతను సమర్థిస్తుంది. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుంది. వారి మద్దతుతో, ఖాతాదారులు తమ లక్ష్యాలను గందరగోళం లేదా ఆందోళన లేకుండా నమ్మకంగా కొనసాగించగలరు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్‌డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుంది.

# 5000 మందితో సకాలంలో రక్తం అందించిన బ్లడ్ డోనర్స్ గ్రూప్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదాలలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. బ్లడ్ అందక ఇబ్బందులు పడుతున్న ఎందర్నో చూసి రక్తదానం పై అవగాహన కల్పించి 2016లో వాట్సాప్ లో ఫ్రీ బ్లడ్ డోనార్స్ గ్రూప్ ఏర్పాటుచేసి రాష్ట్రం లో వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్తదాత లను గ్రూప్ లో కలిపి అడ్మిన్ గా భాద్యతలు చేపట్టిన ఎంఎన్సి కంపెనీ లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్(సివిల్) గా పనిచేస్తున్న మంత్రాల శ్రీధర్ ఫ్రీ బ్లడ్ డోనార్స్ గ్రూప్ ఫౌండర్ గా ముందుకు తీసుకువెళ్తున్నారు. శ్రీధర్ స్వతహాగా ఇప్పటివరకు 28 సార్లకి పైగా రక్తదానం చెయ్యడమే కాకుండా ,ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ లో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన చిన్నారులకు, రోజుల పిల్లలకు,ఆడవారికి , ఆపరేషన్ చేసుకున్న వారికి గ్రూప్ సభ్యుల సహకారం తో 5000 మందితో పై గా రక్తదానం చేయించి ఒక కోడ్ ఏర్పాటు చేయుట జరిగింది. రక్తదానం ఎంతో తృప్తి నిస్తుందనీ, గ్రూప్ సభ్యుల సహకారం తో నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందనీ శ్రీధర్ పేర్కొన్నారు.

# త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన నందన్ డెనిమ్ లిమిటెడ్ సంస్థ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: డెనిమ్ పరిశ్రమలో అగ్ర గామిగా ఉన్న నందన్ డెనిమ్ లిమిటెడ్, మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంలో అత్యధిక ఆదాయాలను అర్జించినట్లు నివేదికలో పేర్కొంది.31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికంలో, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని రూ. 579.12 కోట్లు, సంవత్సరానికి 26.68% వృద్ధి చెందింది అని తెలిపారు.గ్లోబల్ ప్రముఖ డెనిమ్ తయారీదారు, నందన్ డెనిమ్ లిమిటెడ్ 27 సంవత్సరాలకు పైగా డెనిమ్ పరిశ్రమను పునర్నిర్వచిస్తోంది. ఫ్యాషన్ మరియు డిజైన్ పట్ల మక్కువతో, ఇది ప్రతి సంవత్సరం 2000 కంటే ఎక్కువ డెనిమ్ ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ డెనిమ్ ఫాబ్రిక్, నూలు/డైడ్ నూలు, కాటన్ ఫాబ్రిక్ మరియు షర్టింగ్ ఫాబ్రిక్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత ఖాతాదారులకు తయారు చేస్తుంది మరియు సరఫరా చేస్తుంది. విస్తృతమైన ఉత్పత్తుల శ్రేణితో పాటు, కంపెనీ స్కేల్ ఆఫ్ ఎకానమీల ప్రయోజనాలను పొందుతుంది మరియు అత్యంత సవాలుగా ఉన్న పరిస్థితులలో కూడా కీలక ఉత్పత్తులలో దాని మార్కెట్ నాయకత్వాన్ని కొనసాగించడం కొనసాగిస్తుంది.

# జేఎన్టీయూలో ఘనంగా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ లో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు మందా రంజిత్ కుమార్, ప్రణయ్, నరేష్, రమేష్, వినయ్, విహార్, సోమేశ్, అఖిల్, రాజేష్, ప్రేంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల పంపిణి

**- గొప్పగా చదివి ఉన్నతంగా ఎదగాలి : కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ పుస్తకాలు మరియు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ మేరకు బుధవారం చాదర్ఘట్ గవర్నమెంట్ హై స్కూల్ ,సుల్తాన్ బజార్ హై స్కూల్ , నయాబజార్ స్కూల్ లలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు గొప్పగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను ఉపయోగించుకొని జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని గుర్తించాలన్నారు. చదువుతోనే జీవితం ఆనందమయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణలో సర్కారు బడులను కార్పొరేట్ ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని. ఇందులో భాగంగా వేసవి సెలవుల్లో నే సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల , మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో ఏం ఈ ఓ వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య వుస్తకాలు ,స్కూల్ యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించా మన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన తో పాటు మధ్యాహ్న భోజనం,పాఠ్యవుస్తకాలు, యూనిఫామ్స్ తో పాటు స్కాలర్షిప్ అవకాశం కూడా ఉంటుంద న్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విద్యార్థులు ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతి పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన మన ఊరు-మన బడి - మన బస్తి-మన బడి కార్యక్రమంతో సర్కారు బడులు కొత్తరూవు సంతరించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ , బిమయ్య, మహేందర్ శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింత కింది రవీందర్ గౌడ్, ప్రసాద్ పద్మారావు, పొడుగు రాంబాబు, కొండల్ రెడ్డి, లింగం శ్రీనివాస్, రమేష్, వేణు గోపాల్ రెడ్డి, నటరాజ, రవి యాదవ్ ,రమణయ్య, గోవిందా చారి, అహ్మద్, అజాం, మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎట్టకేలకు చెట్ల కొమ్మలకు మోక్షం'

## 'సూర్య' కథనానికి స్పందన

- 'మేజర్ న్యూస్' ప్రత్యేక వార్తకు కదిలిన యంత్రాంగం
- మధురానగర్‌లో పేరుకుపోయిన చెత్త (చెట్ల) కుప్పల తొలగింపు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో పేరుకుపోయిన చెట్ల కొమ్మల కుప్పలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కాలనీ రోడ్లపై రోజుల తరబడి పట్టించుకోకుండా వదిలేసిన చెత్త (చెట్ల కొమ్మల) కుప్పల విషయంలో 'సూర్య' దినపత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. వివరాలలోకి వెళితే...మధురానగర్ కాలనీలో ఇటీవల ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది నరికి రోడ్లపై పడేసి చేతులు దులుపేసుకున్నారు. ఇక ఆ తరువాత వాటిని అక్కడి నుంచి తరలించే విషయంలో విద్యుత్ సిబ్బందిగానీ, జీహె చ్ఎంసీ వారు కానీ పట్టించుకోకపోవడంతో స్థానికులు అనేక ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమస్యను తెలుసుకున్న 'మేజర్‌న్యూస్' ఈ విషయాన్ని బుధవారం సంచిక సిటీ మొదటి పేజీలో ప్రత్యేకంగా ప్రచురించింది. 'కొమ్మలు నరికారు...తరలించడం మరిచారు' అనే ప్రధాన శీర్షికతో అధికారుల అలసత్వాన్ని ఎండగట్టింది. శాఖల మధ్య సమన్వయ లోపాన్ని ఎత్తి చూపింది. దీంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయమై హుటాహుటిన స్పందించారు. తొలగించిన చెట్లకొమ్మలను తరలించాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణిని ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సమితి వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు 'సూర్య' దినపత్రికలో వచ్చిన ప్రత్యేక వార్తా కథనాన్ని వారితో ప్రస్తావించారు. దీంతో విద్యుత్ విభాగం అధికారులు వాహనాలను పంపించడంతో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు సంక్షేమ సిబ్బంది సహకారంతో రోడ్లపై పేరుకుపోయిన చెట్ల కొమ్మలను ఆ వాహనాల్లో నింపించి చెత్త డంపింగ్ యార్డుకు తరలింపజేశారు. కాగా ఈ విషయంలో 'సూర్య' దిన పత్రిక కృషిని కాలనీ వాసులు, సంక్షేమ సమితి వారు ప్రత్యేకంగా అభినందించారు.

## లక్ష్యాన్ని సాధించుకునేందుకు విద్యార్థులు శ్రమించాలి : మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్

- పాఠ్య , నోట్స్ పుస్తకాలను పంపిణి చేసిన మేయర్
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి
- బడీడు పిల్లందరూ బడీలో ఉండాలి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తామెంచుకున్న లక్ష్యాన్ని సాధించుకునేందుకు విద్యార్థులు శ్రమించాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్, బాలాజీనగర్ జెడ్‌పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగ హజరై విద్యార్థులకు ఏకరూపు దుస్తులు (యునిఫాం), పాఠ్య , నోట్స్ పుస్తకాలను కార్పోరేటర్లు గొడుగు వేణుముదిరాజ్, గండి రాంచందర్‌లతో కలిసి ఆమె పంపిణి చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. బడీడు పిల్లందరూ బడీలో ఉండి చదువుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవ జ్ఞులైన ఉపధ్యాయులు విద్యాబోధన చేస్తారని, వారి సేవలను సద్వినియెగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు వరంగా కళ్యాణ లక్ష్మి పథకం -పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు తమ పిల్లల పెళ్ళిళ్ళు చేయడం ఆర్థికంగా ఇబ్బందిని కలిగించే పరిస్థితిని నివారించేందుకే గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ముషీరాబాద్, మారేడుపల్లి మండలాలకు సంబంధించి సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మున్సిపల్ డివిజన్లకు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం సీతాఫలమండిలోని ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో జరిగింది. దాదాపు 135 మందికి ఈ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వివిధ సంక్షేమ పథకాలను అందించాలన్నదే తమ సంకల్పం అన్నారు. ప్రభుత్వ పథకాలకు లంచాలు చెల్లించరాదని, ఎవరైనా డబ్బులు అడిగితే సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత రమేష్, నేతలు రామేశ్వర్ గౌడ్, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కాలంలో ఉత్పన్నమయ్యే సమస్యలపై ఆల్వాల్ సర్కిల్ అధికారులతోసమావేశమైన కార్పొరేటర్లు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వర్షాలు జోరుగా కురుస్తున్నందున ఉత్పన్నమయ్యే సమస్యలపై ముందస్తు చెర్యలు చేపట్టెందుకు ఆల్వాల్ సర్కిల్ జి. హెచ్. ఎమ్. సి., ఉప కమిషనర్ మల్లారెడ్డి పారిశుద్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో గురువారం కార్పొరేటర్లు 134ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి,135, వెంకటావురం డివిజన్ సభితా అనిల్ కిషోర్ లు సమావేశమాయ్యారు. వర్షాకాలం లో వచ్చే సమస్య లు, చేపట్టావలసిన ముందస్తు చర్యల పై అధికారులకు సూచనలు చెయ్యడం జరిగింది.కార్యక్రమంలో జి. హెచ్. ఎమ్. సి., అధికారులతో పాటు స్థానిక బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు పాఠ్యవుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, నరసింహ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## కామాంధుడు కటకటాల పాలు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లైంగిక దాడి జరిపిన కామాంధున్ని కటకటాలు పాలు చేసిన ఘటన నారాయణ గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై నరేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... హిమాయత్ నగర్ వాసి అయిన ప్రియదర్శి కుమార్ సైగల్ మైనర్ బాలికకు దూరపు బంధువు. ఇతను గత కొన్ని సంవత్సరాలగా బాలికను వేధిస్తూ , భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో బాలికకు మాయమాటలు చెప్పి తన షాపుకు తీసుకెళ్లి మూడుసార్లు లైంగిక దాడి జరిపినట్లు తెలిపారు. అప్పటినుంచి భయంతో డిప్రెషన్ కు లోనైన బాలిక జరిగిన విషయం ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మనోవేదనకు గురైందన్నారు. ఈ క్రమంలో బాలిక ఈ నెల మూడున ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ ఆదేశానుసారం తాము విచారణ చేపట్టామన్నారు. దీనిలో భాగంగా నిందితున్ని అరెస్టు చేసి బుధవారం కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు. విచారణమని చేపట్టిన ఎస్సై నరేష్ ,కానిస్టేబుల్ భాస్కర్ ,విష్ణు ,హొంగార్డ్ గౌస్ లను ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. త్వరలో వీరికి రివార్డు కూడా అందజేయనున్నట్లు తెలిపారు.

## రాందేవ్‌గూడ-లంగర్‌హౌజ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు-యూనిఫామ్ అందజేత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ బుధవారం గోల్కొండలోని రాందేవ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో,లంగర్‌హౌజ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు,ఇంగ్లీషు,ఉర్దు మీడియం చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వం తరపున స్కూల్ యూనిఫామ్,పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవుతున్న విద్యార్థిని,విద్యార్థులుకూడ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా చదువులో బాగా శ్రద్ధ కనబర్చి,తమ సత్తాను చాటుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు,బల్దియా అధికారులు,స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నేతలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాలు పంపిణీ

### జవహనగర్ పాఠశాలలో అందజేసిన కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వేసవి సెలవుల అనంతరం స్కూళ్లు తెరిచిన సందర్భంగా డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జీహెచ్ఎస్ అమీర్‌పేట్ నెం.1)లో బుధవారం విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ ముఖ్య అతిథిగా హాజరై వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో పైకి రావాలని సూచించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శాంతా రాథోడ్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్ కుమార్, జీహెచ్ఎంసీ పీవో వెంకటరత్నం, టీచర్లు, సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నేతలు విజయ్, వేణు, మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రావు, ఆంజనేయులు యాదవ్, అఫ్సర్, పూజారి బాల్‌రాజు, పవన్, మహమూద్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## గుడిమల్కాపూర్ జైన్ దాదావాడి దేవాలయంవద్ద విద్యుత్ స్తంభాలకు మరమ్మతు పనులు చేపట్టినందుకు కృతజ్ఞతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ శారదానగర్ కాలనీలోని జైన్ దాదావాడి మందిరం ప్రాంతంలో విద్యుత్ స్తంబాలకు మరమ్మతు పనులు చేపట్టాలని బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ గత కొన్ని రోజులక్రితం ట్రాన్స్‌కో విద్యుత్ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయడంతో, సంబంధిత అధికార,సిబ్బంది ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఇక్కడి విద్యుత్ స్తంభాలకు మరమ్మతు పనులు చేపట్టినందుకు ప్రత్యేకంగా కొల్లూరు పవన్‌కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 14న విజయపల్లవి బోయి జయంతి..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పద్మభూషణ్ డా.బోయిభీమన్న కుమార్తె సితార విద్వాంసురాలు, గాయని, ప్రభుత్వ ఉన్నతోద్యోగి విజయపల్లవిబోయి జయంతి సభని త్యాగరాయగానసభలో ఈనెల 14న సా.5గంటలకు నిర్వహిస్తున్నారు.భీమన్న సాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. లలిత సంగీత స్వరకర్త పీవీ సాయిబాబాకి విజయపల్లవి సంగీత పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.సముద్రాల వేణుగోపాలాచారి, డా.గురజాడశో భాపేరిందేవి, డా.వెలుదండ నిత్యానందరావు,సుంకర సత్యనారాయణ,కే. రామాచారి,సుమిత్రపంపన అతిథులుగా హాజరవుతారు. డా.వట్టికోట యాదగిరి ఆచార్య శిష్యబృందంచే నృత్యప్రదర్శన నిర్వహిస్తున్నారు.

## 25న డా.ఎన్.గోపి 'రేపటి మైదానం' కవిత్వం ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్.గోపి రచించిన కవిత్వం 'రేపటి మైదానం'ఈనెల 25న సా.6గం.లకు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు.డా.కే .శ్రీనివాస్,డా.వోలేటి పార్వతీశం, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ఆచార్యసూర్యధనంజయ్ం,డా. సుంకి రెడ్డి నారాయణరెడ్డి,డా.ఎస్.రఘు, వంగల హర్షవర్ధన్, డా.ఎస్.జితిన్‌కుమార్,కుడికాల వంశీధర్,పుప్పాల శ్రీరామ్,డా.కే.నీరజ అతిథులుగా హాజరుకానున్నారు.కవి డా.ఎన్.గోపీ అమృతోత్సవాన్ని పురస్కరించుకుని 75 కవితలతో 'రేపటి మైదానం'తయారయ్యింది. కిన్నెర సంస్థ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తుంది. ఈమేరకు డా.ఎన్.గోపీ ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి వారిచే జూన్ 30న ద్వితీయ ఉచిత వివాహ పరిచయ వేదిక

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ద్వితీయ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రెండంకెల సంఖ్యతో ఆవిర్భవించిన శ్రీ వేంకటేశ్వర కళ్యాణ వేదిక సమూహం నాలుగు అంకెలకు ఎదిగిందని, గత కొన్ని నెలలుగా కేవలం ఫోన్‌లలో సందడి చేస్తున్న అవివాహితుల కళలను సాకారం చేయడానికి ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా వ్యక్తిగతంగా ప్రత్యక్షంగా మన పిల్లలు ఒకరినొకరు చూసుకొని వారి అభిష్టాల మేరకు మీ బంధాలను వియ్యంతో బలపరుచుకునేందుకు ఈనెల 30 ఆదివారం ఉదయం 9 గంటల నుండి కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలోని యావత్ భగవత్ బంధువులు ఇంతర రాష్ట్రాలలోనిభగవత్ బంధువులు వివాహం కావాల్సిన పిల్లలతో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9440980592, 9949665622, 9346327415 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## కాశ్మీర్ ఘటనలో చనిపోయిన హిందూ యాత్రికులకు నివాళ్లు అర్పించిన ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ నెల 9న కాశ్మీర్ లో మాతా వైష్ణోదేవి ఆలయ దర్శనానికి వెళ్లి వస్తున్న భక్తులపై పాకిస్థాన్ ప్రేరేపిత జిహాదీ ఉగ్రవాదులు మెరుపుదాడి చేసి విచక్షణారహితంగా కాల్పులు జరిపి 10 మంది హిందూ యాత్రికులను చంపారు. ఉగ్రవాదులు చేసిన ఈ నికృష్ట నీచ చర్యకు బలైన యాత్రికులకు నివాళులు అర్పిస్తూ బుధవారం రోజున వారాసిగూడాలో శివాజీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మధుకర్ జి, సుబ్బరాజు, రవి ప్రసాద్ గౌడ్, భాస్కర్ గిరి, కనకట్ల హరి, ఎన్.ఆర్.సత్యనారాయణ, ప్రవీణ్, సురేందర్, అంబాల రాజు, హనుమంతు, ప్రవీణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# దానకర్ణుడు సుమన్...

### మ్యారేజ్‌బ్యూరో పురస్కారాలు ప్రదానం...

### ఏపీలో టీడీపీ కూటమి విజయం పట్ల సుమన్ హర్షం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్అసోసియేషన్ ఫౌండర్ బుర్రాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మహానంది అవార్డులను ప్రదానం చేసారు సుమారు 200మందికి ఈ పురస్కారాలను అందించారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బండ ప్రకాశ్(శాసన మండలి ఉపసభాపతి),హీరో సుమన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వివిధ మ్యారేజీ బ్యూరోలో విజయవంతమైన ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. భాగ్యలక్ష్మి గంగపుత్ర, పూస శివతేజ,చంద్రవతి, వెంకటస్వామి,ప్రమోద్,స్వప్న,మంజులాగౌడ్, సదానందం సునితాచారి,రవీంద్ర,రాజేశ్ గంగపుత్ర,జానకీబాయి తదితరులు పాల్గొన్నారు., దేశాన్నిరక్షించే సైనికుల కోసం తన సొంత స్థలం 150 ఎకరాలను దానం చేసిన్నట్లు హీరో సుమన్ ఈ సందర్భంగా చెప్పడం అందరిలో ఆనందాన్ని కల్గించింది. ఏపీలో టీడీపీ కూటమి విజయం పట్ల సుమన్ హర్షం వ్యక్తం చేసారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## తెలంగాణ ఉద్యమకారుడు.. అందరివాడు 'రుద్రశంకర్'!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : గల్ఫ్ తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రశంకర్ గొప్ప మానవతావాది.సమాజసేవకుడు.ప్రజల మనిషి. కొమురం భీం స్మారక సమితి అధ్యక్షునిగా ఉన్నారు,ఉమ్మడి ఏపీ సంపూర్ణ మద్యనిషాద సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పనిచేసారు. చేనేతలకు అండగా నిలిచాడు. తెలంగాణ ఉద్యమకారునిగా వీరోచిత ప్రజాఉద్యమాన్ని నడిపారు. గల్ఫ్‌లో చనిపోయిన కార్మికుల పార్థివ దేహాలను కులమతాలకు అతీతంగా తన స్వంత డబ్బులతో వారి స్వగ్రామాలకు చేర్చిన మానవత్వం పరిమళించిన మనీషి.25సంవత్సరాలుగా ఈ సేవ చేస్తున్నారు. గల్ఫ్‌లో మృతిచెందిన వారిని పట్టించుకోని ప్రభుత్వాలు కళ్ళుతెరిచేలా శవచైతన్యయాత్రలు తీస్తూ ప్రభుత్వాన్ని తట్టిలేపారు.జలదృశ్యంలోనే తెలంగాణ భీష్ముడు కొండాలక్ష్మణ్ బాపూజీ దహన సంస్కారాలు చేయాలని నాడు కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డిని ఘెరావ్ చేసి విజయం సాధించిన ధీరుడు రుద్రశంకర్.కార్మికుల పక్షపాతి రుద్రశంకర్.నిర్మల్‌పట్టణంలో సొంత నిధులతో కొమురం భీం విగ్రహ ఏర్పాటు చేసారు. కరోనా సమయంలో గల్ఫ్‌కార్మికులు తమ స్వస్థలాకు రప్పిండమే గాక వారి సమస్యలపై కరోనా సమయంలో కూడా అలుపెరుగని పోరు చేసి ప్రభుత్వాలచే పనిచేయించారు. ఈనెల 30న ఈ పోరాటయోధుడు శ్రీవట్టికోట ఆళ్వారుస్వామి స్మారక పురస్కారాన్ని అందుకోబుతున్నారు. ఈ సందర్భంగా రుద్రశంకర్ తనకు ఈ అవార్డును ప్రకటించడం పట్ల కామన్‌డయాస్ కు కృతజ్ఞతలు తెలిపారు!

## ఓబీసీ సెంట్రల్ కమిటీ బీసీ నేత రాజారాం మృతి కి ఘననివాళి-సువర్ణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి భర్త రాజారాం మరణం తీరనిలోటని బీసీ మహిళానేత సువర్ణ పేర్కొన్నారు.అనారోగ్యంతో అకాలమరణం పొందిన రాజారాం మృతి పట్ల ఆమె దిగ్భ్రాంతికి వ్యక్తం చేసారు.నాగర్‌కర్నూల్ జిల్లా చారగొండ మండలం శేరిఅప్పిరెడ్డిపల్లికి వెళ్ళి పలువురు బీసీనేతలు, మహిళానేతలు ,సువర్ణ ఘననివాళులు అర్పించారు. గత 25యేళ్ళుగా బీసీసమాజాల అభ్యున్నతికి ఎం.భాగ్యలక్ష్మి చేస్తున్న సేవలను కొనియాడారు. భాగ్యలక్ష్మిని ఓదార్చారు. ....



మానవతావాది మల్లికార్జునరావుః గణేష్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్ట మల్లికార్జునరావు(64) అకాల మృతిపై కవి బాలగంగాధరయ్య, కాలనీ వాసులు నివాళులు అర్పించారు.తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మానవతావాది మల్లికార్జునరావు అని వారు మల్లికార్జునరావు సేవలను గుర్తుచేసుకున్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ,,,,,**

## జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్‌లో ఘనంగా గేట్ టు గేదర్ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం జియాగూడలోగల ఎంతో పేరుగాంచిన విద్యాశ్రీ హైస్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ శ్యామ్‌వేరా,పాఠశాల కరస్పాండెంట్ సునీతా శ్యామ్‌వేరాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో "గేట్ టు గేదర్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్‌లు ప్రత్యేకంగా ప్రతిష్టించిన శ్రీ సరస్వతి మాతా " చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలో ఉత్తమ గ్రేడ్‌లను సాధించిన విద్యార్థిని,విద్యార్థులను ఘనంగా సత్కరించడమేగాక, పాఠశాల ప్రధానోపాధ్యాయులను,టీచర్లనుకూడ సత్కరించారు. అనంతరం శ్యామ్‌వేరా,సునీతా శ్యామ్‌వేరాలు మాట్లాడుతూ గతంలో మురికివాడలకు నిలయంగా ,ఇంగ్లీషు మీడియంకు నోచుకోని జియాగూడ ప్రాంతంలో ఎన్నో కష్టాలకు గురిఅయి,ఈ మురికివాడ ప్రాంతాల్లో నివసిస్తున్న చిన్నారులకు ఇంగ్లీషు భాషను నేర్పించడంతో,నాడు ఇక్కడ చదివిన విద్యార్థులు,దేశ,విదేశాల్లో మంచి ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. తమ పాఠశాలలో భారతీయ సంస్కృతికి,సాంప్రదాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని, విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు వారు చెప్పారు. అన్ని దానాలకెల్ల విద్యా దానం ఎంతో గొప్పది కావడంవల్లనే,తాము మురికివాడలకు నిలయంగానున్న జియాగూడలో ఇంగ్లీషు మీడియంను ప్రారంభించి, ఎందరో విద్యార్థిని,విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరిగిందన్నారు. తమ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు రెండు సార్లు రాష్ట్ర ముఖ్య మంత్రులచే ప్రతిభా అవార్డు పురస్కారాలను అందుకున్నారని,లక్ష్మి భూమా ఫౌండేషన్ ఆధ్వర్యలో నర్సరీనుంచి పదవ తరగతి వరకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తూ,ఉచిత కంప్యూటర్ శిక్షణా త తరగతులు,సైన్స్ ల్యాబ్,డిజిటల్ తరగతులు,పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఏటా విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్, తెలంగాణ పండుగ,సంక్రాంతి,దసరా,దీపావళి, రంజాన్, క్రిస్మస్,పాఠశాల వార్షికోత్సవాలు,స్పోర్ట్స్ మీట్ వంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలో తమ పాఠశాలలో 98శాతం ఉత్తీర్ణులయ్యారని వారు తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ గ్రేడ్‌ను సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఘన సత్కారం,క్రీడలు, యోగాలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులను పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్న తనం నుంచే లక్ష్యాలను ఎంచుకోవాలి

### క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యార్దులు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హయత్‌నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. హయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పోరేటర్ పాల్గొని విద్యార్దులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సదుపాయాలు కల్పిస్తున్నాయన్నారు. విద్యార్దులు తల్లిదండ్రులు, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్దులు చదువుతో పాటు ఇష్టమైన రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పిల్లలకు సహకరించాలని సూచించారు. స్థానికంగా ప్రభుత్వ పాఠశాలకు తాము ఎన్నో ఏళ్లుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా మా సహాయ సహకారాలు హయత్‌నగర పాఠశాలకు ఉంటాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మరింత మెరుగు పరచా ల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఇంద్ర, ఎపిపిసి చైర్మన్ అమరావతి, గ్రామ పెద్దలు నక్క దర్శన్, భాస్కర్ సాగర్, బిజెపి నాయకులు గంగని శ్రీను, ఆధ్యాపకులు బాల్‌రెడ్డి, భాస్కం ౯రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, శ్రీదేవి, సరిత, ఉత్తర, నాగశైలజ తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్‌లోని రామకృష్ణ థియేటర్ వద్ద టి.డి.పి.మహా కూటమి విజయోత్సవ సంబరాలు జరుపుకున్న టి.డి.పి. గోషామహల్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగవ సారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టి.డి.పి. మహా కూటమి ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో టి.డి.పి. గోషామహల్ నియోజకవర్గం పార్టీ నేతల ఆధ్వర్యంలో బుధవారం అబిడ్స్‌లోని రామకృష్ణ థియేటర్ ప్రాంతంవద్ద టి.డి.పి. నేతలు పదవీ ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.డి.పి. సీనియర్ నేతలు రాం నారాయణ యాదవ్,ఊర్మిళాదేవి,కె.డి. దినేష్,టి. అనిల్,వాసు,శ్రీనివాస్,ఘనశ్యామ్ భాటి,జె. మహేష్‌బాబు, జయరాజ్‌యాదవ్,అజీజ్‌ఖాన్,వినోద్‌కుమార్,సోమ శేఖర్,ఆనంద్ అండెకార్,ఆనంద్‌సింగ్,సంతోష్‌సింగ్,అమర్‌నాథ్‌సింగ్, నర్సింగ్ ప్రసాద్, రాజు ముదిరాజ్, సాంబశివ,వెంకటేష్, సరస్వతి బాయి, తులసీ బాయి,మహ్మద్ రఫీక్,రాజు తదితరులు పాల్గొని పదవీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు జరుపుకుని,టపాసులు కాల్చి,అందరికి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా సి.ఎం. నారా చంద్రబాబునాయుడు,జన సేనా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్,బి.జె.పి. నేతలు పురంధేశ్వరి తదితరులకు ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకోగా వ్యవహారించిన జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు యావత్తు తెలుగు జాతి ప్రజలందరు ఏకమై,వై.సి.పి.పార్టీని చిత్తుగా ఓడించి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారని వారు చెప్పారు. ఐదేళ్ళ నరరూప రాక్షస పాలనను ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు చేయి,చేయికల్పి,అందరు కల్సికట్టుగా వైసిపిని చిత్తుగా ఓడించి తమ ప్రతీకారం తీర్చుకుని, టి.డి.పి. కూటమికి భారీ మెజారిటీని అందించి, టి.డి.పి.కూటమికి పట్టాభిషేకం చేశారని, ఇది విజయం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిదని వారు చెప్పారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 12)ః విద్యార్థులు సెలవులు ముగించుకొని నూతన విద్యాసంవత్సరం 2024-25 ప్రారంభం కావడంతో మనికొండ మున్సిపల్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనికొండ మున్సిపల్‌లోని ప్రైమరి స్కూల్‌లో ఉచిత పాఠ్య పుకాలు మరియు యూనిపామ్స్‌ని పంపిణీ చేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్యానాయక్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, రవికాంత్‌రెడ్డి, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో నాణ్యామైన విద్య

### -చేవెళ్లలో బాలుర పాఠశాలలో బడిబాట కార్యక్రమం

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 12) ఃప్రభుత్వ బడుల్లో నాణ్యామైన విద్య లభిస్తుందని తహసీల్దార్ కృష్ణయ్య, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఎంపీడీవో హిమాబింధు అన్నారు. మొదటిరోజు పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో చేవెళ్ల బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాట,

## పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు డి.ఏస్సీ చేపట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు డిఏస్సీ చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ మోడల్ పాఠశాల ఆలియాలో పాఠశాల పిల్లలకు టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్,యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి, కోడ్‌కి ముందే ప్రభుత్వం తెలంగాణలో 26,872 పాఠశాలలో రూ.1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మౌళికక వసతులు,త్రాగునీరు, టెబుల్స్, మరమ్మతులు,కలర్స్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, తాను మంత్రులు, కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ పాఠశాలలనుంచి వచ్చిన వాళ్ళమేనని ఆయన చెప్పారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, పాఠశాలలో ఆనేక వసతులు కల్పిస్తున్నామని, విద్యార్థులకు యూనిఫామ్,పుస్తకాలు, కంప్యూటర్ ఇలా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, రాష్ట్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని,తల్లిదండ్రులు తమ గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వానికి,విద్యార్థులకు వారధిగా ఉంచి విద్యార్థులకు సమాజం గురించి ,విద్య గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ లేకుండా బట్టలు,మధ్యాహ్న భోజనం కార్యాలు కల్పిస్తున్నామని,విద్యార్థులు మంచిగా చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా తగిన చరయులు తీసుకుంటున్నామని, మెగా డీఏస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తుందని,పిల్లలను ఉన్నత విద్యవైపుకు మళ్ళించేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడాలన్నారు. విద్యా బోధనద్వారా గురు దేవో భవ,ఆచార్య దేవో భవ అని నిరూపించాలంటూ ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి శుభకాంక్షలు తెలియజేశారు. అంతేగాక పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ గ్రేడ్‌ను సాధించిన విద్యార్థిని,విద్యార్థులను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్, జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓంప్రకాష్, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్, నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. విశ్వనాథం గుప్తా,పాఠశాల కమిటీ ప్రతినిధిరాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.